విగ్రహాలు మార్చితే..అభివృద్ధా..!

తెలంగాణ అస్థిత్వాన్ని దెబ్బతీసిన సీఎం రేవంత్‌రెడ్డి

క్షీరాభిషేకంలో బీఆర్ఎస్ నాయకులు

బంజారాహిల్స్, డిసెంబర్ 10 : ప్రజల గుండెల్లో ఉన్న తెలంగాణ తల్లి రూపాన్ని ప్రభుత్వాలు మార్చలేవని ఖైరతాబాద్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఇన్‌చార్జి మన్నె గోవర్ధన్‌రెడ్డి అన్నారు. సెక్రటేరియేట్‌లో తెలంగాణ తల్లి విగ్రహం అంటూ కొత్త రూపాన్ని ప్రతిష్ఠించడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త నిరసన కార్యక్రమం చేపట్టారు. దీనిలో భాగంగా మంగళవారం బంజారాహిల్స్‌లోని తెలంగాణ భవన్‌లో కొలువైన తెలంగాణ తల్లి విగ్రహానికి నియోజకవర్గం బీఆర్ఎస్, కార్యకర్తలు, ఉద్యమకారులతో కలిసి ఇన్‌చార్జి మన్నె గోవర్ధన్‌రెడ్డి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మన్నె గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ.. పార్టీలకు అతీతంగా తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా 2007లో తెలంగాణ తల్లి విగ్రహం రూపొందిందని, సబ్బండ వర్గాలు తల్లిని పూజిస్తూ అలుపెరుగని పోరాటం చేశారన్నారు. ఉద్యమ సారథి కేసీఆర్ మీద ఉన్న కక్షతో తెలంగాణ తల్లి రూపాన్ని నేటి సీఎం రేవంత్‌రెడ్డి మార్చారని, ప్రజల గుండెల్లో కొలువైన తెలంగాణ తల్లి రూపాన్ని తొలగించడం ఎవరి తరం కాదన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మన్నె కవితారెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నేతలు రాంచందర్, రావుల విజయ్‌కుమార్, రాజు జేజోల, వెంకీ ముదిరాజ్, సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్‌పై కక్ష్య సాధింపు చర్యలకు

పాల్పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

బండ్లగూడ: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని దీనికి భవిష్యత్‌లో కాంగ్రెస్ పార్టీ భారీ మూల్యం చెలించుకోక తప్పదని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు రావుల కోళ్ల నాగరాజు పేర్కొన్నారు. తెలుగు తల్లికి జరిగిన అన్యాయంతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు రాజేంద్ర నగర్ నియోజకవర్గం పరిధిలోని బండ్లగూడ,రాజేంద్రనగర్‌లో బీఆర్ఎస్ నాయకులు తెలుగు తల్లి చిత్రపటానికి పాల అభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో వీరేందర్, దుర్గేష్, పెంటయ్య యాదవ్, సందీప్, మహేష్, క్రిష్ణ, జావెద్, మాలిక్,శాంతినాయక్,వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

రాజేంద్రనగర్‌లో:

రాజేంద్రనగర్ డివిజన్ పరిధిలోని డెయిరీఫాం చౌరస్తాలో డివిజన్ అధ్యక్షుడు ధర్మారెడ్డి తెలంగాణ తల్లి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రీతంరాజ్,నవీన్‌కుమార్, గిరిబాబు,నరేష్,గౌతం,నరేందర్,అశ్వక్,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయి

శంషాబాద్ రూరల్: తెలంగాణ తల్లిని మార్చిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ డైరక్టర్ బుర్కుంట సతీష్, మాజీ ఎంపీపీ జయమ్మ పేర్కొన్నారు. శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఎయిర్‌పోర్టు కాలనీలో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో ఒక్కరోజైన జై తెలంగాణ అనని వ్యక్తిని సీఎం చేస్తే తెలంగాణ ఆత్మగౌరవం ఎక్కడ ఉంటుందని ప్రశ్నించారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మంచర్ల శ్రీనివాస్,మండలపార్టీ ప్రధాన కార్యదర్శి మంచర్ల మోహన్ రావు,చిన్నగండు రాజేందర్, వెంకట్‌రెడ్డి, బీసీసెల్ అధ్యక్షుడు సత్యనారాయణగౌడ్, గుంటి చరణ్,మండల కో-ఆప్షన్ సభ్యుడు గౌష్‌పాషా,యూత్ అధ్యక్షుడు రాజ శేఖర్‌గౌడ్,రాచమల్ల రమేష్, భిక్ష పతి, మురళి,కుమార్, లింగం శ్రీశైలం,గిరిగౌడ్, మాణిక్‌రెడ్డి, బాలయ్య, పాల్గొన్నారు.



బంజారాహిల్స్‌లోని తెలంగాణ భవన్‌లో తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం కార్యక్రమంలో పాల్గొన్న గోవర్ధన్‌రెడ్డి,కార్పొరేటర్ కవితారెడ్డి తదితరులు



శంషాబాద్ మున్సిపాలిటీలో తెలంగాణ తల్లికి పాలభిషేకం చేస్తున్న ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ డైరక్టర్ సతీష్, మాజీ ఎంపీపీ జయమ్మ, బీఆర్ఎస్ నాయకులు

బండ్లగూడ చౌరస్తా వద్ద తెలుగు తల్లి చిత్ర పటానికి క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

చిల్లర రాజకీయాలు చేస్తే ..సహించేది లేదు

ఎర్రగడ్డ, డిసెంబర్ 10: అధికార పార్టీకి చెందిన రాష్ట్ర స్థాయి నాయకులతో పాటు గల్లీ స్థాయిలో లీడర్లుగా చలామణి అవుతున్న వాళ్లు చిల్లర రాజకీయాలు చేయటంలో నంబర్‌వన్ స్థానానికి ఎదిగారని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. ఆ పార్టీ వాళ్లు చేసే చిల్లర రాజకీయాలు, తప్పుడు ఆరోపణలను ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. బోరబండ డివిజన్ బీఆర్ఎస్ ప్రధాన నాయకుల సమావేశం మంగళవారం స్థానిక వినాయకరావునగర్‌లో జరిగింది. డివిజన్ అధ్యక్షుడు కృష్ణమోహన్‌తో పాటు పలువురు నాయకులు ఈ సమావేశంలో మాట్లాడారు. బోరబండ సంపూర్ణ అభివృద్ధి బీఆర్ఎస్ హయాం లో జరిగిందన్న విషయాన్ని డివిజన్‌లో ఏ చిన్న పిల్లవాడిని అడిగినా చెబుతారని కృష్ణమోహన్ పేర్కొన్నారు. ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌ను కాంగ్రెస్ వాళ్లు అనవసర విషయాల్లోకి లాగటాన్ని తాము తీవ్ర స్థాయిలో ఖండిస్తున్నామని.. ఇలాంటివి మళ్లీ పునరావృతమైతే సహించేది లేదని హెచ్చరించారు. బోరబండ బస్ టెర్మినల్ నుంచి పాత ఓపీ మీదుగా ఉన్న ఇరుకు రహదారి విస్తరణపై అధికార పార్టీ వాళ్లు నోరెందుకు విప్పటం లేదని బీఆర్ఎస్ నాయకులు ప్రశ్నించారు. సమావేశంలో పార్టీ నేతలు విజయకుమార్, యూసుఫ్, బాబూరావు, బాబానాయక్, రహమత్, వసంతరావు, జేఎల్ మేరీ, రజి యా, అజయకుమారి, శ్రీలక్ష్మి, పార్వతి, విజయలక్ష్మిరెడ్డి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కృష్ణమోహన్ తదితరులు

తెలంగాణ సాయుధ పోరాటాన్ని

స్ఫూర్తిగా తీసుకొని..

హిమాయత్‌నగర్,డిసెంబర్10: మహత్తర తెలంగాణ సాయుధ పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకుని కార్మిక రాజ్య స్థాపనకు ఉద్యమాలు విస్తృతం చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాల్‌రాజ్ కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు.పాత్రికేయులు పాశం యాదగిరి అందించిన సేవలను ప్రభుత్వం గుర్తించినందుకు మంగళవారం హిమాయత్‌నగర్‌లోని ఎస్ఎన్‌రెడ్డి భవన్‌లో పాశం యాదగిరిని పలువురు అభినందించారు.అనంతరం జరిగిన సభలో బాల్‌రాజ్ మాట్లాడుతూ దేశంలోని 28 కోట్లమంది కార్మికులు ఎలాంటి హక్కులు, ప్రయోజనాలు పొందకుండా నష్ట పోతున్నారన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నిరంకుశ తీరుతో కార్మిక వర్గంకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శులు విలాస్‌రావు,ఓమయ్య,రంగారెడ్డి జిల్లా ప్రధా న కార్యదర్శి పానుగంటి పర్వతాలు, నేతలు సబ్బురాజ మౌళి,వి.జైపాల్‌రెడ్డి, ఉస్మాన్, రాములు,గోవర్ధన్ పాల్గొన్నారు.

కోకాపేటలో దొడ్డి కొమురయ్య

భవనం పరిశీలన

మణికొండ, డిసెంబర్ 10: రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కురుమలంతా తమ ఆత్మగౌరవాన్ని చాటుకోవాలని రాష్ట్ర కురుమ సంఘ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ యెగ్గెం మల్లేశం కురుమ అన్నారు. ఈనెల 14న సీఎం రేవంత్‌రెడ్డి, కర్నాటక సీఎం సిద్ధి రామయ్య కురుమ, హర్యాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ తదితరులతో కలిసి ప్రారంభించనున్న ఈ భవనాన్ని మంగళవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, బీసీ సంక్షేమ శాఖ అధికారుల బృందం, ఆర్డీవో వెంకట్‌రెడ్డి, డీసీపీ శ్రీనివాస్, నార్సింగి మున్సిపల్ కమీషనర్ కృష్ణమోహన్‌రెడ్డి, వివిధశాఖల అధికారులు కోకాపేట సెజ్‌లోని కురుమల ఆత్మగౌరవ భవనం వద్ద యెగ్గెం మల్లేశం ఏర్పాట్లను పరిశీలించారు.

కురుమలు

భారీగా తరలిరావాలి

కోకాపేటలోని దొడ్డి కొమురయ్య కురుమల ఆత్మగౌరవ భవనం ఈనెల 14న జరిగే ప్రారంభోత్సవ కార్యక్రమానికి కురుమలంతా పెద్ద ఎత్తున తరలిరావాలని రాష్ట్ర కురుమ సంఘ ప్రతినిధి గౌరీ సతీష్‌కురుమ మంగళవారం ఓ ప్రకటనలో పిలుపునిచ్చారు.

జారి పడితే..బాధ్యులెవరు ..!

బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కిస్మత్‌పూర్ నుంచి బండ్లగూడకు వెళ్లే దారి ప్రమాదకరంగా మారింది.కట్ట మైసమ్మ దేవాలయం వద్ద సీసీ రోడ్డు వేసి వదిలేశారు. రోడ్డుకు ఒక వైపు గడ్డి చేనులు ఉండటంతో రోడ్డు పక్కన మట్టి కొట్టుకు పోయింది. ఈ రహదారి గుండ నిత్యం అనేక మంది వాహనదారులు రాకపోకలు కొనసాగిస్తుంటారు.వాహనదారులు అటుగా వెళ్తున్న సమయంలో పొరపాటున వాహనం పట్టు తప్పితే ప్రమాదం జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

– బండ్లగూడ,డిసెంబర్10

చిన్నారుల్లో ఆధ్యాత్మిక విలువలు పెంచాలి

టీటీడీ కల్యాణ మండపంలో విజేతలకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

హిమాయత్‌నగర్, డిసెంబర్10: చిన్నారుల్లో ధార్మిక చైతన్యం తీసుకొచ్చేందుకు భగవద్గీత పోటీలు ఎంతో దోహద పడతాయని పలువురు వక్తలు అన్నారు.గీత జయంతి సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానం, హిందూ ధర్మ ప్రచార పరిషత్‌ల సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం హిమాయత్‌నగర్‌లోని టీటీడీ కల్యాణ మండపంలో విద్యార్థులకు భగవద్గీత శ్లోక కంఠస్థ పోటీలు జరిగాయి.ఈ పోటీలో విజేతలైన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ,తృతీయ బహుమతులతో పాటు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో టీటీడీ కల్యాణ మండపం మేనేజర్ నీరజ,పరిషత్ ప్రోగ్రామ్ అసిస్టెంట్ జి.హరినాథ్,జూనియర్ అసిస్టెంట్ సతీష్ కుమార్, ప్రతినిధులు విశ్వేశ్వరరావు,రుక్మిణి కుమారి,సృజన,పద్మజా రాయ్,శ్రీదేవి,పీవీఎన్ సత్యవాణి, పూర్ణ, రేణుకాదేవి,కేశవమూర్తి పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో శ్రీ హనుమాన్ గాయత్రి మహాయజ్ఞం

ఫిలింనగర్‌లోని వినాయక్‌నగర్ పర్వతాంజనేయ స్వామి ఆలయంలో శ్రీ హనుమాన్ గాయత్రి మహాయజ్ఞ మహోత్సవం మంగళవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా తెల్లవారుజామున అభిషేకం, గాయత్రీ హోమం తదితర పూజలు నిర్వహించారు. అనంతరం హనుమాన్ మాల వేసిన భక్తులు ప్రత్యేక భజన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం అన్న ప్రసాద వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు రామానుజ ఆచార్యులు, సంపంగి మురళీకృష్ణ, రామకృష్ణ, ఈదమయ్య, ఓర్సుశ్రీను,కరుణాకర్, శేఖర్, లింగరాజు, తిరుపతయ్య, రత్నయ్య శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.– బంజారాహిల్స్,డిసెంబర్ 10:

పేదలు బతకాలా..వద్దా..!

అత్తాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకుడు అప్పారెడ్డి ముఖేష్

మైలార్‌దేవ్‌పల్లి, డిసెంబర్ 10: కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రాష్ట్రంలో పేద ప్రజలను బతకనిచ్చేలా లేదని అత్తాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు అప్పారెడ్డి ముఖేష్ మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొ న్నారు. డిజిల్ ఆటోలను జొటర్ రింగ్ రోడ్డు అవతల నడుపుకోవాలని చెప్పడం హేయమైన చర్య అని అన్నారు. పొట్టకూటి కోసం అప్పులు, ఫైనాన్స్‌ల ద్వారా డ్రైవర్లు ఆటోలను తెచ్చుకొని వాటిని నడిపిస్తూ తమ కుటుంబాన్ని పోషించుకుంటుంటే సీఎం రేవంత్‌రెడ్డి వారి పొట్టకొట్టాలని చూస్తున్నారన్నారు. డిజిల్ ఆటోలను పూర్తిగా నగరంలో నడిపించే వీలు లేకుండా చేస్తామని అనడం సరైన పద్ధతి కాదన్నారు.

తండ్రి మందలించాడని..

అభిషేక్ (ఫైల్)

ఖైరతాబాద్,డిసెంబర్ 10 : తండ్రి మందలించాడని ఓ బాలుడు ఇంటి నుంచి వెళ్లిపోయారు. ఖైరతాబాద్ పోలీసు స్టేషన్ పరిధిలో ఈ ఘటన చోటు చేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...ఖైరతాబాద్‌లోని లక్ష్మీనగర్‌కు చెందిన అబ్రహం కొడుకు అభిషేక్ (14) స్కూల్‌కు వెళ్లకుండా ఇంటి వద్ద పిల్లలతో కలిసి ఆడుకుంటుండగా, తండ్రి మందలించాడు. దీంతో ఇంట్లో ఎవరికి చెప్పకుండా వెళ్లిపోయాడు. బంధువులు, స్నేహితుల ఇండ్లలో ఆరా తీసినా ఫలితం లేకపోవడంతో మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేయగా, మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

మైలార్‌దేవ్‌పల్లి: ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకోని వాటి పరిష్కారానికి పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. లక్ష్మిగూడ రాజీవ్ గృహకల్ప కాలనీలో ఆయన మంగళవారం జీహెచ్ఎంసీ, జలమండలి అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా నెలకొన్న సమస్యలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ.. సమస్యలు లేకుండా పరిష్కారానికి కృషి చేస్తామని వారికి హామీ ఇచ్చారు.

సమానత్వం కోసం పనిచేయాలి

హిమాయత్‌నగర్,డిసెంబర్10: రాజ్యాంగం కల్పించిన మానవ హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాసేందుకు ప్రయత్నిస్తోందని,వాటి పరిరక్షణ కోసం ప్రతి పౌరుడు కృషి చేయాలని సుప్రీం కోర్టు న్యాయవాది వడ్లమూరి కృష్ణ స్వరూప్,ఇంటర్నేషనల్ మానవ హక్కుల కాన్ఫడరేషన్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ వి.ఎల్.రాజు పిలుపు నిచ్చారు.ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా మంగళవారం హిమాయత్‌నగర్‌లోని పరివర్తన లా ఛాంబర్‌లో సదస్సు జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవ సమాజం మధ్య వివక్షత, అణిచివేత, ఆధిపత్యం, ప్రాంతీయ భాష, ప్రాంతాల మధ్య వివక్షత లేకుండా స్వేచ్ఛ, సమానత్వం కోసమే మానవ హక్కులను డిక్లరేషన్ చేయడం జరిగిందన్నారు.భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 ప్రకారం చట్టం ముందు అందరూ సమానమేనని మానవ హక్కులను కల్పించడం జరిగిందన్నారు.ప్రజాపాలన అందిస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పేదలను ఇబ్బందులకు గురిచేస్తుందని,ఈ ప్రభుత్వానికి ప్రజలు తగిన సమయంలో గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు. పౌరులందరికీ రాజ్యాంగ పరంగా అనేక హక్కులు కల్పించబడ్డాయని వాటిని పొందేందుకు పోరాటాలు చేయాలని ప్రజలకు పిలుపు నిచ్చారు.ఈ సదస్సులో ఐహెచ్ఆర్‌సీ చైల్డ్ విభాగం చైర్ పర్సన్ హైకోర్టు న్యాయవాది గ్రేస్ శివరాణి,ప్రధాన కార్యదర్శి రాఘవేందర్,నగర అధ్యక్షురాలు డి.సంధ్య,ఆర్‌పీఐ రాష్ట్ర అధ్యక్షుడు అశోక్,డీబీపీ నగర అధ్యక్షుడు మద్దెల ప్రవీణ్,కార్యనిర్వాహక అధ్యక్షుడు చిపర్తి సుబ్బారావు,విద్యార్థి విభాగం రాష్ట్ర కో-ఆర్డినేటర్ ఇటికాల గణేష్,నేతలు కాసాని అశోక్ కుమార్,సుచంద్ర,న్యాయవాదులు ప్రణీత,భూమిక,సంధ్య పాల్గొన్నారు.

హిమాయత్‌నగర్‌లోని పరివర్తన లా ఛాంబర్‌లో జరిగిన సదస్సులో మాట్లాడుతున్న సుప్రీంకోర్టు న్యాయవాది వడ్లమూరి కృష్ణ స్వరూప్ తదితరులు

పూలసాగుతో..అధిక దిగుబడులు

హార్టికల్చర్ వీసీ డా. రాజిరెడ్డి

వ్యవసాయ యూనివర్సిటీ, డిసెంబర్ 10: పూల సాగుకు దేశ వ్యాప్తంగా డిమాండ్ ఉందని , అందుకు అనుగుణంగా మన మంతా కృషి చేయాలని కొండాలక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం ఉపకులపతి డా. రాజిరెడ్డి అన్నారు.మంగళవారం రాజేంద్ర నగర్ పూల విభాగం హెడ్ డా. గద్దె జ్యోతి ఆధ్వర్యంలో జరిగిన పూల తోటల పెంపకంలో రైతు శిక్షణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పూల సాగులో విద్యావంతులైన యువత ప్రాధాన్యత పెరగాలన్నారు. నూతన టెక్నాలజీకి అనుగుణంగా పంట సాగు మరింత పెరగాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో పూలసాగుకు ఎక్కువ డిమాండ్ ఉందని అందుకు అనుగుణంగా యువత ముందుకు రావాలని సూచించారు. కూరగాయలు ,పండ్లతో పాటు తాజా పూలకు ఎక్కువ డిమాండ్ ఉందన్నారు. రాష్ట్రంలో గత పదేళ్లలో పూల సాగుకు ప్రాధాన్యత పెరిగిందన్నారు. రాష్ట్ర ఏర్పాటు అనంతరం బతుకమ్మ, దసరా, సంక్రాంతి, ఉగాది తదితర పండుగలకు తాజా పూల డిమాండ్ పెరిగిందన్నారు. చామంతి, బంతి , మల్లెలు తక్కువ కాలంలో ఎక్కువ దిగుబడి, చీడపీడలను తట్టుకునే రకాలను విడుదల చేశామన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనతి కాలంలోనే ఈ ప్రాంతంలో ఉద్యాన రంగంలో విప్లవాత్మక మార్పు వచ్చిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ అనుబంధాలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని అందులో భాగంగానే వీసీలను నియమించడం , ప్రత్యేక నిధులతో అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్, ఐఏఎస్ డా. యాస్మిన్‌భాష అన్నారు.నాణ్యమైన పూల విత్తనాలు, రకాలను రైతులకు అందుబాటులో ఉంచాలన్నారు.

ప్రధానంగా చామంతి పూల సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు దేశంలోని వివిధ రాష్ట్రాలో అధిక ప్రాధాన్యత గల 115 రకాల చామంతి మొక్కలను ప్రదర్శించారు. కార్యక్రమంలో వర్సిటీ డీఆర్ డా.లక్ష్మీనారాయణ, డా. విజయ, రిజిస్ట్రార్ డా. భగవాన్, కళాశాల అసోసియేట్ డీన్ డా. ప్రశాంత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చామంతి పూలతోటను పరిశీలిస్తున్న ప్రొఫెసర్లు

నా రూల్స్ పాటించాలి..

- పాఠశాలకు ముందుగానే.. విద్యార్థులు వచ్చినా..అనుమతి లేదు
- పోలీసులు చెప్పినా...ఐ డోంట్‌కేర్
- ఒయాసిస్ పాఠశాల హెచ్ఎం తీరుపై గుస్సా
- ఆందోళన చేసిన విద్యార్థులు, తల్లిదండ్రులు

శంషాబాద్ రూరల్, డిసెంబర్ 10 : ఆలస్యంగా పాఠశాలకు వచ్చారని విద్యార్థులను లోపలికి అనుమతించకపోవడంతో విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఆందోళనకు దిగిన ఘటన మంగళవారం శంషాబాద్ మండలంలో చోటు చేసుకున్నది. విద్యార్థులు వారి తల్లిదండ్రులు తెలిపిన వివరాల ప్రకారం శంషాబాద్ మండలంలోని అమ్మపల్లి రెవెన్యూ పరిధిలో ఒయాసిస్ పాఠశాల ఉన్నది. పాఠశాల సమయం 8:30నిమిషాలు ఉండగా 8:20 నిమిషాలకు పాఠశాల గేట్‌కు తాళం వేశారు. దీంతో విద్యార్థులు గేటు బయటే ఉన్నారు. విద్యార్థులు వారి తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వడంతో విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు శంషాబాద్-షాబాద్ రోడ్డుపై ఆందోళనకు దిగారు. శంషాబాద్ ట్రాఫిక్ పోలీసులు చేరుకొని విద్యార్థులను వారి తల్లిదండ్రులను సముదాయించి అక్కడినుంచి తరలించారు. విద్యార్థులను లోపలికి అనుమతిస్తే వెళ్లిపోతామని విద్యార్థుల తల్లిదండ్రులు చెప్పినా పాఠశాల హెచ్ఎం ఉమాదేవి స్పందించకపోడంతో మరోసారి విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళనకు దిగారు. వారి ఆందోళనకు నర్కూడ గ్రామ మాజీ సర్పంచ్ సిద్దులు, స్థానిక నాయకులు అశోక్, బుర్కుంట గోపాల్, సంజీవ, నాగేష్, దేవేందర్, మహేష్‌లతో పాటు పలువురు అక్కడికి చేరుకొని విద్యార్థులను లోపలికి అనుమతివ్వాలని ఆందోళన చేశారు. సమాచారం అందుకున్న సీఐ నరేందర్‌రెడ్డి, ఎస్సై భాస్కర్‌లతో పాటు పలువురు సిబ్బంది అక్కడికి చేరుకొని ఆందోళన చేస్తున్న వారిని ఆందోళన విరమింపజేశారు. అనంతరం సీఐ నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో పాఠశాల హెచ్ఎం ఉమాదేవి కార్యాలయానికి స్థానిక నాయకులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు చేరుకొని సమావేశమై మాట్లాడారు. ఎవరి మాటలు నేను వినను నేను చెప్పిన విధంగానే వినాలి... అలా అయితే మా పాఠశాలకు పంపించండి లేదా మీ ఇష్టమని హెచ్ఎం స్పష్టం చేశారు. దీంతో సీఐ నరేందర్‌రెడ్డి జోక్యం చేసుకొని రోడ్డు పక్కన ఉన్న గేట్ నుంచి కాకుండా మరో గేట్ ద్వారానే విద్యార్థులను లోపలికి అనుమతించాలని సూచించారు.

విద్యార్థులను లోపలికి అనుమతించకపోవడంతో గేట్ ఎదుట ఆందోళన చేస్తున్న విద్యార్థులు, వారి తల్లిదండ్రులు

వ్యక్తి అదృశ్యం

మైలార్‌దేవ్‌పల్లి, డిసెంబర్ 10: పనికి వెళ్తున్నానని వెళ్లిన ఓ వ్యక్తి అదృశ్యమైన ఘటన మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బాబుల్‌రెడ్డినగర్‌కు చెందిన సుదర్శన్(40) అత్తాపూర్‌లోని శికారా 1 అపార్ట్‌మెంట్ నిర్మాణం వద్ద వాచ్‌మెన్‌గా పని చేస్తున్నాడు. ఈ నెల 5న ఉదయం 7 గంటలకు పనికి వెళ్లి రాత్రి 10 గంటలైనా ఇంటికి రాలేదు. ఆందోళనకు గురైన కుటుంబ సభ్యులు చుట్టు పక్కల ప్రాంతాలు, బంధువుల, స్నేహితుల వద్ద వాకాబు చేసిన ఎలాంటి ఆచూకీ లభించలేదు. దీంతో మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీం తో పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

వ్యక్తిపై దాడి

బంజారాహిల్స్, డిసెంబర్ 10: మద్యం మత్తులో అకారణంగా ఓ వ్యక్తి పై దాడి చేసిన ఘటన బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 12లోని ఎన్‌బీటీనగర్‌లో నివాసం ఉంటున్న ప్రవేశ్ కుమార్ ఎలక్ట్రిషియన్‌గా పనిచేస్తుంటాడు. వెంగళరావునగర్ బస్‌స్టాప్ సమీపంలో ఆటో కోసం ప్రవేశ్ కుమార్ నిలబడి ఉన్న సమయంలో అదే ప్రాంతానికి చెందిన విజయ్‌కుమార్(22) అనే యువకుడు బైక్‌మీద అక్కడకు వచ్చాడు. మద్యం మత్తులో ఉన్న విజయ్‌కుమార్ రోడ్డుకు అడ్డంగా నిల్చున్నావంటూ ప్రవేశ్ మీద విచక్షణా రహితంగా దాడికి పాల్పడ్డాడు. ఈ మేరకు బాధితుడు మంగళవారం బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా బీఎన్ఎస్ 126(2), 115 (2), 355 సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

తప్పుడు పత్రాలతో

ఇల్లు ఆక్రమణ

-దాడికి పాల్పడిన వ్యక్తులపై కేసు

బంజారాహిల్స్,డిసెంబర్ 10: అద్దెకు ఉన్న ఇంటిని తప్పుడు పత్రాలతో ఆక్రమించుకోవడంతో పాటు దాడికి పాల్పడుతున్న వ